# ఆషూరాఅ్ రోజు ఉపవాసం యొక్క విశిష్ఠత

ضل صيام عاشوراء
للغة التلغو

ఆషూరాఅ్ రోజు (ముహర్రం నెల 10వ తేదీ) ఉపవాసం గురించి అడిగిన ప్రశ్నకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా జవాబిచ్చారని అబూ ఖతాదహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖించినారు:

أَحْتَسِبُ عَلَى اللهِ أَنْ يُكَفِّرَ السَّنَةَ الَّتِي قَبْلَهُ ... (مسلم ١١٦٢)

"ఆయన ఆషూరాఅ్ రోజు ఉపవాసానికి ప్రతిఫలంగా క్రిత సంవత్సరపు పాపాలు మన్నిస్తాడని నేను అల్లాహ్ నుండి ఆశిస్తున్నాను."

## ఆషూరాఅ్ దినమున ఉపవాసం పాటించే పద్ధతి:

ఆషూరాఅ్ రోజు ఉపవాసం యొక్క మూడు పద్ధతులను కొందరు ఇస్లామీయ పండితులు ఇలా తెలిపినారు.

1. ఆషూరాఅ్ రోజు (ముహర్రం 10వ తేదీ) ఉపవాసంతో పాటు, దాని ముందు రోజున లేదా దాని తరువాత రోజున కూడా ఉపవాసం ఉండటం.
2. కేవలం ఆషూరాఅ్ రోజున (ముహర్రం నెల 10వ తేదీన) మాత్రమే ఉపవాసం ఉండటం.
3. ఆషూరాఅ్ రోజు (ముహర్రం 10వ తేదీ) ఉపవాసంతో పాటు, దాని ముందు రోజు (ముహర్రం 9వ తేదీ) మరియు దాని తరువాత రోజులలో (ముహర్రం 11వ తేదీలలో) కూడా ఉపవాసం ఉండటం. అంటే వరుసగా మూడు రోజులు (ముహర్రం నెల 9, 10 మరియు 11వ తేదీలు) ఉపవాసం పాటించడం.

గమనిక: కేవలం ఆషూరాఅ్ రోజున మాత్రమే ఉపవాసం ఉండటంలో ఎలాంటి తప్పూ లేదు – దీనికి ఆధారం షేఖ్ ముహమ్మద్ బిన్ సాలెహ్ అల్ ఉథైమిన్ (రహిమహుల్లాహ్) యొక్క ఫత్వా.

## ఆషూరాఅ్ దినమున ఉపవాసం ఎందుకు ఉండవలెను:

ఆషూరాఅ్ దినమున అంటే ముహర్రం 10వ తేదీన అల్లాహ్ తన ప్రవక్త మూసా అలైహిస్సలాంను మరియు ఆయన ప్రజలను, ఫిరౌను మరియు అతడి ప్రజల దౌర్జన్యం నుండి రక్షించినాడు. కాబట్టి దీనికి కృతజ్ఞతగా అల్లాహ్ కొరకు ఉపవాసం ఉండవలెను.

1013115 - 106011

## ఆషూరాఅ రోజు ఉపవాసం - కొన్ని ప్రయోజనాలు:

1. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తూ ఆషూరాఅ దినము యొక్క ఉపవాసం పాటించడం ఉత్తమం.
2. ఆషూరాఅ రోజు (ముహర్రం 10వ తేదీ) కంటే ఒక రోజు ముందు లేదా ఒక రోజు తరువాత కూడా ఉపవాసం ఉండటం ఉత్తమం.
3. ఈ రోజు చాలా శుభమైనది. పూర్వం నుండే దీని పావనత్వం మరియు ఔన్నత్యం ప్రసిద్ధి గాంచియున్నది.
4. పూర్వ సమాజములలో నెలల నిర్ణయం ఇంగ్లీషు క్యాలెండరును బట్టి కాక, చంద్రుడి గమనాన్ని బట్టి జరిగేదని స్పష్టమవుతున్నది. ఎందుకంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపి ఉన్నారు – అల్లాహ్ ముహర్రం 10వ తేదీన ఫిరౌను మరియు అతడి సహచరులను వినాశం చేసినాడు. మరియు ప్రవక్త మూసా అలైహిస్సలాం మరియు అతని సహచరులకు ఆ రోజున విజయం ప్రసాదించినాడు.
5. ఆషూరాఅ దినమున ఉపవాసం ఉండటమనేది రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం యొక్క సున్నతు (విధానం) నుండి స్పష్టంగా ధృవీకరించబడియున్నది. ఉపవాసం కాకుండా ఈ దినమున చేసే ఇతర చేష్టలన్నీ నూతన కల్పితాలే (బిదాఅతులే) తప్ప ఇంకేమీ కావు. అంతేకాక అవన్నీ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాలకు విరుద్ధమైనవి కూడా.

- ఒక దినపు ఉపవాసానికి బదులుగా మొత్తం ఒక సంవత్సరపు పాపాలన్నీ క్షమించివేయడమనేది అల్లాహ్ మనపై చూపుతున్న అనంతమైన కరుణకు మరియు అనుగ్రహానికి ఒక చిన్న మచ్చుతునక మాత్రమే. నిశ్చయంగా అల్లాహ్ సాటిలేని అనుగ్రహం కలవాడు.

- ఓ నా సోదరులారా! ఈ అనుగ్రహాన్ని చేజిక్కించుకోవటానికి సిద్ధపడండి. తమ నూతన సంవత్సరాన్ని అల్లాహ్ కు విధేయత చూపటంలో, దానధర్మాలు చేయటంలో మరియు పుణ్యాలు సంపాదించటంలో పోటీపడుతూ ప్రారంభించండి. పుణ్యాలు, మంచిపనులు తప్పకుండా పాపాలను, చెడుపనులను చెరిపివేస్తాయి.

(ఈ విషయాలు షేఖ్ ముహమ్మద్ బిన్ సాలెహ్ అల్ ఉథైమిన్ రహిమహుల్లాహ్ యొక్క (الضياء اللامع) నుండి మరియు షేఖ్ సాలెహ్ అల్ ఫౌజాన్ హాఫిజహుల్లాహ్ యొక్క (الخطب المنبرية) నుండి తీసుకోబడినవి.)



المكتب التعاوني للدعوة و توعية الجاليات بالربوة
ISLAMIC PROPAGATION OFFICE IN RABWAH
TEL:014454900 FAX:014970126 هاتف: ٠١٤٤٥٤٩٠٠ فاكس: ٠١٤٩٧٠١٢٦